సాక్షి ఏలూరు

శుక్రవారం । 11 । ఆగస్టు । 2023



చేబ్రోలు కాలనీ పరిశీలన

ఉంగుటూరు: చేబ్రోలు కాలనీని ఈ నెలలో సీఎం వర్చువల్ విధానంలో ప్రారంభించను న్నారు. గురువారం కాలనీని ఎమ్మెల్యే వాసు బాబు అధికారులు పరిశీలించారు.



కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

పెదపాడు : పెదపాడు మండలం వీరమ్మకుం ట గ్రామానికి 10 టన్నుల కోళ్ల వ్యర్థాలు తర లిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

పంచామృతాలతో పూజలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రంలో గురువారం విఘ్నేశ్వర పూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల విరాట్‌కు పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో విశే షంగా అభిషేకాలు నిర్వ హించారు.

న్యూస్‌రీల్

పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్తగా గుడాల గోపి



గుడాల గోపి

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా గుడాల హరిగోపాల రావు (గోపి)ను నియ మించారు. గురువారం పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియ మించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడిం చింది. భీమవరం నియోజకవర్గంలోని వీరవా సరం గ్రామానికి చెందిన గోపి నవదుర్గా మెరైన్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, గుడాల ఎక్స్‌పోర్ట్ వ్యాపారం చేస్తున్నారు. ఆయనకు భార్య మం గతాయారు, కుమారుడు సాయిబాలాజీ, కుమార్తె కోమలి శ్రీ విజయదుర్గ ఉన్నారు. ఆయన బీఏ పూర్తిచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తనను నియోజకవర్గ ఇన్‌చా ర్జ్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గం లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించేలా పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



కొవ్వలి పాఠశాలలో నులిపురుగు నివారణపై అవగాహన కల్పిస్తున్న డీఈఓ, డీఎంఅండ్‌హెచ్‌ఓ

దెందులూరు: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టకపోతే విద్య, ఆరోగ్యం కుంటుపడుతుందని జిల్లా విద్యా శాఖాధికారి శ్యాం సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆశ అన్నారు. గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్‌ఎల్ ఎన్‌వీజీ శర్మ ఆధ్వర్యంలో జాతీయ నులిపు రుగు నివారణపై జిల్లా అధికారులు సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్ టాబ్లె ట్లను పంపిణీ చేశారు. జగనన్న గోరుముద్ద అమలును జిల్లా అధికారులు పరిశీలించి విద్యా ర్థులతో పాటు కూర్చొని భోజనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి, సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో అత్యుత్తమ పాఠ శాలగా కొవ్వలి ఉన్నత పాఠశాలను తీర్చిదిద్ద తున్న దాత వెలమాటి జనార్దనరావు, హెచ్‌ఎం శర్మ పాఠశాల ఉపాధ్యాయులను డీఈఓ శ్యాం సుందర్, డీఎంఅండ్‌హెచ్‌ఓ అభినందించారు.

పోగొట్టుకున్న ఉంగరం భక్తుడికి అందజేత



ఉంగరాన్ని భక్తుడికి అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు

ద్వారకాతిరుమల: శ్రీవారి కేశఖండనశాల స్నానపు గదిలో ఒక భక్తుడు పోగొట్టుకున్న రూ.75 వేలు విలువ చేసే బంగారపు ఉంగ రాన్ని, ఆలయ అధికారులు, సిబ్బంది నిజాయ తీగా అతడికి అందజేశారు. వివరాల్లోకి వెళితే.. ఏలూరుకు చెందిన దేవిరెడ్డి భాస్కరరెడ్డి స్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా గురు వారం ఉదయం క్షేత్రానికి విచ్చేశారు. ముం దుగా ఆయన కేశఖండనశాలలో తలనీలాలు సమర్పించి అక్కడే స్నానం చేశారు. ఆ సమ యంలో తన వేలికున్న ఉంగరం స్నానపు గదిలో జారి పడిపోవడాన్ని గుర్తించకుండా ఆలయానికి వెళ్లిపోయారు. ఒక భక్తుడికి ఆ ఉం గరం దొరకడంతో దాన్ని తీసుకెళ్లి కేశఖండన శాల గుమస్తాకు అప్పగించారు. ఉంగరం దొరికిందన్న సమాచారాన్ని మైక్‌లో విన్న సదరు భక్తుడు కేశఖండనశాలకు వెళ్లి, ఉంగరం గుర్తులను తెలిపాడు. దాంతో ఆలయ సూప రింటెండెంట్ రమణరాజు ఆ భక్తుడికి ఉం గరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భక్తుడు భాస్కరరెడ్డి ఆలయ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.

డీఈఎల్‌ఈడీ పరీక్షకు 162 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డీఈఎల్‌ఈడీ 3వ సెమిస్టర్ పరీక్షలు, ద్వితీయ సంవత్సరం సప్లిమెం టరీ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు 3వ సెమిస్టర్ పరీక్షకు 148 మందికి గాను 144 మంది హాజరుకాగా నలుగురు గైర్హా జరయ్యారు. ద్వితీయ సంవత్సరం సప్లిమెం టరీ పరీక్షకు 71 మంది విద్యార్థులకు 18 మం ది హాజరు కాగా 53 మంది గైర్హాజరయ్యారు. గురువారం పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖా ధికారి పీ.శ్యామ్ సుందర్ తెలిపారు.

సమగ్రంగా ఓటరు సర్వే

- జిల్లాలో ఇంతవరకూ 55.84 శాతం సర్వే పూర్తి
- ఈ నెల 21 నాటికి నూరు శాతం లక్ష్యం



సాక్షి ప్రతినిధి, ఏలూరు: రానున్న సార్వత్రిక ఎన్నిక లకు ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమగ్రంగా సర్వే చేస్తూ పూర్తి స్థాయిలో జాబితా తయారీలో అధికారులు బిజీగా ఉన్నారు. ఓటర్ల జాబితా వెరిఫికేషన్ సర్వే వేగంగా సాగుతుంది. గత నెల 20 నుంచి ఈ నెల 21 వరకు షెడ్యూల్ రూపొందించి దానికనుగుణంగా సర్వే ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 55.84 శాతం సర్వే పూర్తయ్యింది.

జూలై 21 నుంచి ఇంటింటి సర్వే

ఏలూరు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. గత నెలలో జిల్లాలోని 1,736 పోలింగ్ స్టేషన్లకు 1,736 మంది పోలింగ్ అధికారులను నియమించారు. గత నెల 12 నుంచి 20 వరకు పోలింగ్ అధికారులకు శిక్షణ, ఇతర కార్యక్రమాలు నిర్వహించి జూలై 21 నుంచి ఇంటిం టి సర్వే ప్రారంభించారు. నూతన ఏలూరు జిల్లాలో ఏలూరు నగరం, ఉంగుటూరు, దెందులూరు, చింత లపూడి, కైకలూరు, నూజివీడు, పోలవరం నియోజ కవర్గాల పరిధిల్లో మొత్తం 1736 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో 1421 గ్రామీణ ప్రాంతాల్లో ఉం డగా 315 పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 5,86,924 నివాసాలు ఉన్నాయి. నూరు శాతం నివాసాల్లో సర్వే ప్రక్రియ కొనసాగుతుంది.

నియోజకవర్గాల వారీగా పోలింగ్ స్టేషన్లను ప్రామా ణికంగా తీసుకుని సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నారు.

నియోజకవర్గాలవారీగా..

- ఉంగుటూరు నియోజకవర్గంలో 90,552 ఇళ్లకు 64,457 ఇళ్లలో(71.18 శాతం) సర్వే పూర్తయ్యింది.
- నూజివీడు నియోజకవర్గంలో 79,681 నివాసా లకు 57,372 నివాసాల్లో(72 శాతం) సర్వే పూర్తయ్యింది.
- ఏలూరు నగరంలో 68,778 ఇళ్లకు 47,381 ఇళ్ల లో(68.89) సర్వే చేశారు.
- దెందులూరు నియోజకవర్గంలో 71,586 ఇళ్లకు గాను 32,371 ఇళ్లలో (45.22) సర్వే నిర్వహించారు.
- పోలవరం నియోజకవర్గంలో 90,476 ఇళ్లకు 45,263 నివాసాల్లో (50.03) సర్వే పూర్తయ్యింది.
- చింతలపూడి నియోజకవర్గంలో 1,11,659 నివా సాలకు 50,907 నివాసాల్లో(45.63 శాతం) సర్వే పూర్తి చేశారు.
- కైకలూరు నియోజకవర్గంలో 74,195 నివాసా లకు 29,950 నివాసాల్లో (40.37 శాతం) సర్వే పూర్తి చేశారు.
- ఏడు నియోజకవర్గాల్లో కలిపి 5,86,924 ఇళ్లకు 3,27,741 నివాసాల్లో (55.84) శాతం సర్వే నమోదైంది.

21 నాటికి సర్వే పూర్తి



ఈ నెల 21 నాటికల్లా జిల్లాలో నూరు శాతం సర్వే పూర్తవుతుంది. ఓటర్ల జాబితా సర్వేపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి రోజు సమీక్షించడంతో పాటు రాజకీయ పార్టీలతో మూడు పర్యాయాలు సమావేశాలు నిర్వహించి వారి నుంచి అభ్యం తరాలు తీసుకున్నాం. 18 సంవత్సరాలు నిం డిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులకు అవగాహన కల్పిస్తున్నాం.

– వె.ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లా కలెక్టర్

ఇప్పటి వరకు 3,27,741 ఇళ్ళల్లో సర్వే పూర్తి చేశారు. వీటిలో 6,322 మంది కొత్త ఓటరు కార్డుకు దరఖాస్తు చేసుకోగా వాటిలో 6163 దరఖాస్తులు అధికారులకు అందాయి. 875 డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు గుర్తించారు. 4218 మంది మృతి చెందిన వారి ఓట్లను గుర్తించి 3981 దరఖాస్తులు స్వీకరించి సర్వే, పరిశీలన అనంతరం తొలగించనున్నారు. ఓటరు కార్డులో చిరునామాలు, ఇతర మార్పుల కోసం 10,727 దరఖాస్తులు అందాయి. మరోవైపు రాజకీయ పార్టీలతో మూడు విడతల్లో కలెక్టర్ నేతృ త్వంలో సమావేశాలు నిర్వహించారు. జూలై 20, 26 తేదీలు, ఈ నెల 9న సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించారు. ఈ నెల 21 నాటికి నూరుశాతం సర్వే పూర్తిచేయనున్నారు.

జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలి



ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి

పెదవేగి: సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థు లకు మార్గదర్శకంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి చెప్పారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి జి.రాజేశ్వరి గురువారం పెదవేగి మండలం దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ డెంటల్ మెడికల్ కళాశాల యాజమాన్యానికి, ప్రొఫెసర్లు, సిబ్బందికి ర్యాగింగ్ నిరోధంపై చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎప్ప టికప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలని, వారి ప్రవర్తన, మానసిక స్థితిని గమనించాల న్నారు. జూనియర్ విద్యార్థులకు తోటి విద్యార్థుల నుంచి ఏమైనా ఒత్తిడి ఉందా అనే విషయాన్ని తెలు సుకుంటూ ఉండాలని, సీనియర్ విద్యార్థులు జూని యర్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబర్స్ కూనా కృష్ణారావు, డాక్టర్ సీహెచ్ వంశీకృష్ణ, ఎల్.వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ధర్మరాజు పాల్గొన్నారు.

బ్రాహ్మణులంటే అపార గౌరవం

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఉపముఖ్యమంత్రి కొట్టును సత్కరిస్తున్న బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

తాడేపల్లిగూడెం అర్బన్: బ్రాహ్మణత్వం గొప్పదని, బ్రాహ్మణులంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అపార మైన గౌరవం ఉందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మ ప్రచార పరిషత్‌ను ఏర్పాటు చేశామని మంత్రి కొట్టు వెల్లడించారు. అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం, అర్చక సమాఖ్య ప్రతినిధులు మంత్రి కొట్టును కలిసి ఘనంగా గురువారం సత్కరించారు. భీమవరం గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో సంభవిం చిన దుర్ఘటనకు ప్రభుత్వం స్పందించిన తీరుపట్ల బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కొట్టు తక్షణం స్పందించి భీమ వరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసుతో చర్చించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడం ప్రశంసనీ యమన్నారు. కొట్టు మాట్లాడుతూ.. సోమేశ్వ రస్వామి దర్శనార్థం వచ్చిన ఒక అర్చకుడిపై దేవ స్థానం చైర్మన్ భర్త దురుసుగా ప్రవర్తించడం దురదృ ష్టకరమన్నారు. ఈ సంఘటన తన దృష్టికి రాగానే తక్షణ చర్యలు చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం బ్రాహ్మణులకు, అర్చకులకు ప్రత్యేక స్థానం కల్పిం చిందన్నారు. ప్రభుత్వం, దేవదాయ శాఖ ధర్మ ప్రచార పరిషత్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఇటీవల అన్నవరం శ్రీరమా సత్యనారాయణస్వామి దేవ స్థానం వద్ద కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఈనెల 16న శ్రీకాళహస్తిలో నిర్వహించడంతోపాటు రాష్ట్రంలోని అన్ని దేవాయలాల్లో ప్రతీ ఆలయ పరి ధిలో నెలరోజులపాటు ఏడాది పొడవునా ధర్మప్ర చారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్ర మంలో అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య ఉపాధ్య క్షుడు ద్రోణంరాజు రవికుమార్, సత్యవాడ దుర్గాప్ర సాద్, ఆలిండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సభ్యులు జి.కామేశ్వరశర్మ, కృష్ణాజిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రయాగకృష్ణ, సూరంపూడి కామేష్, వెల వలపల్లి జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

డబ్బు కోసమే బాబును సమర్థిస్తున్న పవన్

తాడేపల్లిగూడెం రూరల్: ప్రస్తుత జగన్, గత చం ద్రబాబు పాలనను కనీసం బేరీజు వేసుకోకుండా ఏకపక్షంగా చంద్రబాబును పవన్ కళ్యాణ్ సమర్థిస్తు న్నాడని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ దుయ్యబట్టారు. గురువారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం పుల్లాయగూడెంలో మీడియాతో మాట్లా డారు. పవన్ కేవలం డబ్బు కోసం మాత్రమే చంద్ర బాబును సమర్థిస్తున్నాడని విమర్శించారు. అసలు రాజకీయ పార్టీ ఎందుకు పెట్టావని నిలదీశారు. షామియానా టెంట్‌హౌస్ మాదిరిగా పార్టీని తయారు చేశావన్నారు. ఐటీ పితామహుడిగా తనకు తాను చెప్పుకోవడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు నుంచి ఎలా దోచుకోవాలో నేర్చుకోవచ్చని ఎద్దేవా చేశారు. చంద్రబాబు మార్కు ఉన్న ఏ ఒక్క పథకమైన ఉంటే చెప్పాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా పవన్ తెలివి తెచ్చుకోకుంటే దేవుడు కూడా ఏం చేయలేడన్నారు.

ప్రపంచ కుబేరుడిగా మారాలనే..

ప్రపంచంలోనే అత్యంత కుబేరుడిగా మారాలనే చం ద్రబాబు అమరావతికి తెర లేపారని కొట్టు సత్యనా రాయణ విమర్శించారు. చంద్రబాబు తన పాల నలో లక్షల కోట్లు దోచేశాడని.. ఆ సొమ్ముతో భూములు కొనుగోలు చేశాడని ఆరోపించారు. అమ రావతి ప్రాంతంలో రూ.2 లక్షల కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు వేసి తన భూములకు మంచి ధర వస్తే ఆ ధనంతో ప్రపంచ కుబేరుడిగా మారాలనే ఆలో చనలో భాగమే అమరావతి అని పేర్కొన్నారు.

12, 13 తేదీల్లో గుంటూరులో ఐలు మహాసభలు



ఐలు మహాసభల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఈ నెల 12, 13 తేదీల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) 12వ రాష్ట్ర మహాసభలు గుంటూరులో నిర్వహిస్తున్నట్లు ఐలు ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి శైలజ తెలి పారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఐలు 12వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను గురువారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ గుం టూరు రింగ్ రోడ్డులోని శుభం కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. ఈ సభలో ముఖ్య అతిథిగా మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ హాజరవుతు న్నారన్నారు. రెండో రోజున ప్రముఖ జర్నలిస్టు తీస్తా సెతల్వాడ్ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు. రెండు రోజుల మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోర్టులకు చెందిన 500 మంది న్యాయవాదులు ప్రతి నిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఏలూరు కమిటీ కార్యదర్శి గెద్దా విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐలూ మహాసభకు ఏలూరు కోర్టులో ప్రాక్టీస్ చేసే న్యాయవాదులు 10 మంది ప్రతినిధులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పుచ్చల వెంకట్, న్యాయవాదులు జిల్లెళ్ళమూడి ప్రసాద్, ఎం.శ్రీనివా సరావు, టీజీపీ లక్ష్మి, కె.మోహన చంద్ర, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో పోషకాహార లోపానికి చెక్



ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న కలెక్టర్ వెంకటేష్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏడాదికి రెండుసార్లు పిల్లలతో అల్బెండజోల్ మాత్రలు మింగించడం ద్వారా వారిలో రక్తహీనత, పోషకాహార లోపం తొల గించవచ్చని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరులోని సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 536 మం దికి నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేస్తు న్నామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగ న్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల్లో పిల్లలం దరికీ తమ యంత్రాంగం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. పిల్లల్లో అత్యధిక శాతం రక్త హీనత లోపం వల్లే ఎక్కువ అనారోగ్యాలకు గురవు తున్నారని ప్రతి ఆరు నెలలకు ఒకసారి మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత లోపాన్ని అధిగమిం చడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల శరీరంలో నులిపురుగులు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల ఆక్సిజన్, హిమోగ్లోబిన్ శాతం తగ్గి, తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకునేలా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగో దావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎస్పీ పీ.మేరీ ప్రశాంతి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆశ, డీఈవో పీ.శ్యామ్ సుందర్, ఎన్‌సీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మానస, అదనపు ఎస్పీ ఎం జేవీ భాస్కరరావు, స్కూల్ హెడ్మాస్టర్ వీ.స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలం కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నామని ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ, కాడ్‌బరీ చాక్లెట్ తయారీ కంపెనీలో టీమ్ మెంబర్‌గా పని చేసేం దుకు ఇంటర్ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు. 18 నుంచి 20 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ ఉద్యోగాలకు అర్హులని అన్నారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ నెల 14వ తేదీన కేఆర్‌పురం ఐటీడీ ఏలో ఉదయం 9 గంటలకు నిర్వహించే ఇంట ర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఉద్యోగంలో సెలక్ట్ అయిన వారికి ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9150015264 నెంబరులో సంప్రదించాలని కోరారు.

స.హ. చట్టం అమలు శుభపరిణామం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాచార హక్కు చట్టం అమలును గ్రామ స్థాయి వరకూ తీసుకువచ్చి సచి వాలయాల స్థాయిలో అమలు చేయడం శుభ పరిణామమని టీమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ జాతీయ అధ్యక్షుడు కమ్మ శివరామ కృష్ణ ఒక ప్రకట నలో తెలిపారు. గ్రామ స్థాయి నుంచి అవినీతి నిర్మూలనకు నాంది పలకడం ముఖ్యమంత్రి జగన్ నిజాయతీకి నిదర్శనమన్నారు. ఈ నిర్ణయం సమాచార హక్కు చట్టం మరింత బలోపేతం కావడానికి ఎంతో దోహదపడుతుందన్నారు.

ఆయిల్ పామ్ ఉత్పత్తిలో పోటీపడాలి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



లింగపాలెం మండలం ముడిచెర్లలో ఆయిల్ పామ్ మొక్కల పంపిణీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే ఎలీజా



లింగపాలెం మండలం ముడిచెర్ల సచివాలయం వద్ద నా భూమి–నా దేశం ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే ఎలీజా

లింగపాలెం: ఆయిల్ పామ్ తోటల సాగును పెంచేం దుకు ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను వినియో గించుకొని అత్యధిక ఉత్పత్తి సాధించటంలో రైతులు ముందంజులో ఉండాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంక టేష్ కోరారు. గురువారం మండలంలోని ముడిచెర్లలో ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రైతులకు పామాయిల్ మొక్కలు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే ఏలూరు జిల్లా ఆయిల్ పామ్ పంట పండించటంలో మొదటి స్థానంలో ఉం దన్నారు. ఈ ఏడాది జిల్లాలో 7,265 హెక్టార్లకు పరి పాలనా ఆమోదం లభించిందన్నారు. ఇప్పటికే 1,054 హెక్టార్లలో ప్లాంటేషన్ చేపట్టినట్లు తెలిపారు. పెదవేగి మండలం రామశింగవరంలో 50 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ నర్సరీ, ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రతి పాదనలు సిద్ధం చేశామన్నారు. రాయితీలను రైతు లకు సకాలంలో అందించేలా శ్రద్ధ చూపుతామ న్నారు. ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఉద్యాన పం టలలో ఆయిల్ పామ్ సాగు లాభదాయకమన్నారు. ఆయిల్ పామ్ రైతులకు ప్రభుత్వం అండగా ఉం టుందన్నారు. అంతర్జాతీయంగా తలెత్తే పరిణామా లవల్ల ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని అలాంట ప్పుడు రైతులు నిరాశ చెందవద్దన్నారు. రైతులంద రికీ మొక్కలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ రావి రమాదేవి, లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు, చింతలపూడి మార్కెట్ యార్డు చైర్మన్ జగ్గవ రపు జానకీ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, ఉద్యానవన శాఖ డీడీ రామ్మోహన రావు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, అధి కారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

దేశరక్షణకు ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. గురువారం నా భూమి–నా దేశం, నేలతల్లికి నమ స్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అమరవీరుల పేర్లు గల శిలాఫ లకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎలీజా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని కోరారు. కలె క్టర్ మాట్లాడుతూ అహింసాయుత పోరాటంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయులతో పాటు దేశ రక్షణకోసం అహర్నిశలు కృషి చేసిన వీరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఒకొక్క మం డలం నుంచి ఒకరు గ్రామాల నుంచి సేకరించిన మట్టిని కలశాల్లో తీసుకొని ఈనెల 27, 28 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

29 నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు



ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయంలో ఈ నెల 29 నుంచి స్వామి వారి దివ్య పవిత్రో త్సవాలు నిర్వహించను న్నట్టు ఆలయ ఈఓ వేం ద్ర త్రినాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ ఉత్సవాలను వచ్చే నెల 1 వరకు అత్యం త వైభవంగా జరుపుతామన్నారు. ఏడాది పొడ వునా ఆలయంలో తెలిసీ, తెలియక జరిగిన తప్పుల ప్రాయశ్చిత్తం నిమిత్తం నాలుగు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు జరపడం ఇక్కడ సంప్ర దాయంగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఆలయ అర్చకులు 29న అంకురార్పణతో ఈ ఉత్సవాలకు శ్రీకారం చుడతారని తెలిపారు. 30న పవిత్రాధివాసం, 31న పవిత్రావరోహణ, ఉత్సవాల్లో ఆఖరి రోజైన వచ్చేనెల 1న ఆలయ యాగశాలలో మహా పూర్ణాహుతి వేడుకలు కన్నుల పండువగా జరుగుతాయన్నారు. ఈ ఉత్సవాలు జరిగే నాలుగు రోజుల పాటు ఆలయంలో స్వామి వారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్టు ఈఓ తెలిపారు.

క్లుప్తంగా

దొంగ నోట్ల ఘటనలో ఇద్దరి అరెస్టు

జంగారెడ్డిగూడెం: దొంగనోట్లు చలామణి చేసి కారులో పరారవుతున్న ఇద్దరు వ్యక్తులను గురువారం రాత్రి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్పీ మేరి ప్రశాంతి ఆదేశాలతో ఎస్సై ఎం.సాగర్‌బాబు, ఎస్‌బీ హెచ్‌సీ రాజు, సిబ్బంది గురువారం రాత్రి స్థానిక శ్రీనివాసపురం జంక్షన్ వద్ద నిఘా వహించారు. ఆ సమయంలో ఇద్దరు యువకులు కారులో వెళుతుండటాన్ని గమనించి వారిని వెంబడించి పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.50 లక్షల అసలు నగదు, కారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తమ వద్ద ఉన్న దొంగనోట్లను అప్పటికే చలామణి చేశారని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

స్వర్ణాంధ్రలో 'బెదురులంక' చిత్ర యూనిట్ సందడి



విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న హీరో కార్తికేయ, హీరోయిన్ నేహశెట్టి

నరసాపురం రూరల్: బెదురులంక-2012 చిత్రం హీరో, హీరోయిన్లు కార్తికేయ, నేహశెట్టి గురువారం నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సందడి చేశారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాను అందరూ ఆదరించాలన్నారు. హీరోయిన్ నేహశెట్టి మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ అలరిస్తుందని చెప్పారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా అందరినీ కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆర్‌కే మీడియా ప్రమోషన్ టీం మాట్లాడుతూ బెదురులంక అనే ఊరిలో 2012 యుగాంతం వస్తుందన్న పుకార్లు ఎలాంటి పరిణామాలు తీసుకొచ్చాయనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కిందన్నారు. హీరో, హీరోయిన్లు విద్యార్థులతో ఫొటోలు, సెల్ఫీలు దిగి సందడి చేశారు. కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, స్వర్ణాంధ్ర కళాశాల డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడేలా..

- నేడు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడత నిధులు విడుదల
- అమలాపురంలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్

ఏలూరు (టూటౌన్): మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడేలా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ పథకంలో మూడు విడతలుగా నగదు అందజేసిన ప్రభుత్వం తాజాగా శుక్రవారం కోనసీమ జిల్లా అమలాపురంలో నాలుగో విడత వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నిధులు అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. వాస్తవానికి గత నెల 26న ఈ పథకాన్ని అమలాపురంలో ప్రారంభించాల్సి ఉండగా, వర్షాల కారణంగా ఆరోజు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడత కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ నెల 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన స్వహస్తాలతో ప్రారంభించనున్నారు.



డ్వాక్రా సమావేశంలో సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళలు (ఫైల్)

రెండు జిల్లాల్లో రూ.114.75 కోట్ల లబ్ధి

వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం నాలుగో విడతలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో మొత్తం 76,819 స్వయం సహాయక సంఘాలకు చెందిన 8,38,596 మందికి రూ.114.75 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. ఏలూరు జిల్లా పరిధిలోని 42,404 గ్రూపులకు చెందిన 4,67,406 మందికి రూ.61.74 కోట్ల వరకు ప్రయోజనం చేకూరనుంది. పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని 34,415 గ్రూపులకు చెందిన 3,71,190 మందికి రూ.53.01 కోట్లు లబ్ధి కలుగనుంది.

అర్హులందరికీ వర్తింపు



అర్హత ఉన్న ప్రతి మహిళకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని వర్తింపచేస్తున్నాం. నాలుగో విడత సున్నా వడ్డీ సొమ్మును శుక్రవారం సీఎం వైఎస్ జగన్ విడుదల చేయనున్నారు. ఏలూరు జిల్లాలో 37,658 గ్రూపులకు చెందిన 4,21,572 మందికి రూ.53.79 కోట్ల మేరకు సున్నా వడ్డీ రాయితీ లభించనుంది.

– ఆర్.విజయరాజు, డీఆర్‌డీఏ పీడీ, ఏలూరు జిల్లా

రుణాలు సక్రమంగా చెల్లిస్తే లబ్ధి



తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించిన వారికి వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా లబ్ధి వర్తించేలా చర్యలు తీసుకున్నాం. పశ్చిమగోదావరి జిల్లాలో 28,874 గ్రూపులకు చెందిన 3,12,705 మందికి మొత్తం రూ.42.86 కోట్లు ప్రయోజనం చేకూరనుంది.

– ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఆర్‌డీఏ పీడీ, పశ్చిమగోదావరి జిల్లా

అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.సుధీర్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పొగడాల నాగమణి వెంట్రుకల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ 19న మధ్యాహ్నం మండలంలోని గొల్లగూడెంలో ఆమె వెంట్రుకల వ్యాపారం చేస్తోంది. ఆ సమయంలో అక్కడికొచ్చిన కామవరపుకోటకు చెందిన వజ్రగిరి తిరుపతయ్య, వజ్రగిరి రాంబాబు పాతకక్షల నేపథ్యంలో నాగమణిని వెనుక నుంచి పట్టుకుని, అసభ్యకరంగా ప్రవర్తించారు. కేకలు విని ఆమె భర్త అక్కడికి రావడంతో తిరుపతయ్య, రాంబాబు వెంటనే ఆమెను పక్కకు పడవేసి అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై పెద్దల వద్ద పంచాయితీ పెట్టినా న్యాయం జరగలేదు. దీంతో బాధితురాలు గురువారం ద్వారకాతిరుమల పోలీసులను న్యాయం చేయాలంటూ ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గురువారం చెప్పారు.

పౌల్ట్రీ మందుల నిల్వలపై తనిఖీలు

- తణుకులో డ్రగ్, విజిలెన్స్ అధికారుల దాడులు
- అనుమతులు లేకుండా గోదాముల్లో భారీగా నిల్వలు
- హోల్‌సేల్ లైసెన్స్‌తో రిటైల్‌గా విక్రయాలు

తణుకు: నిబంధనలకు విరుద్ధంగా పౌల్ట్రీ మందులు విక్రయిస్తున్నారనే సమాచారంతో తణుకులోని పౌల్ట్రీ మందుల నిల్వల గోదాములపై ఔషధ నియంత్రణ శాఖ, విజిలెన్స్ అధికారులు గురువారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ సంస్థపై చేసిన దాడుల్లో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున పౌల్ట్రీ మందులు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్, జాహ్నవి మార్కెటింగ్ అసోసియేట్స్‌తోపాటు వీటికి అనుసంధానంగా ఉన్న ఐదు గోదాములపై ఈ దాడులు చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మూడు గోదాములతోపాటు శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ వద్ద మరో రెండు గోదాములను అధికారులు తనిఖీలు చేశారు. వీటిలో ఒక గోదాముకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు తేల్చారు. అంతేకాక హోల్‌సేల్ లైసెన్సు తీసుకుని రిటైలర్లకు విక్రయించాల్సిన మందులను నేరుగా రైతులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. తణుకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పి.మల్లికార్జునరావు, విజిలెన్స్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జి.జీవని మాట్లాడుతూ అనుమతులు లేకుండా గోదాములు నిర్వహిస్తుండటమే కాక వాటిల్లో మందుల నిల్వకు అనుమతులు లేవని తనిఖీల్లో గుర్తించామని చెప్పారు. తనిఖీలపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. మందుల విక్రయంపై శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్ సంస్థపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో గోదాముల్లో అనుమతులు లేకుండా మందుల నిల్వలు



శ్రీనివాస పౌల్ట్రీ మెడికల్స్‌లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్, డ్రగ్ అధికారులు

పౌల్ట్రీ ముసుగులో ఆక్వాకు విక్రయాలు?

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో ఇటీవల ఆక్వా సాగు విస్తరించింది. తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా చేపలు, రొయ్యల సాగులో నిషేధిత యాంటీబయోటిక్స్ మందులను వినియోగిస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే పౌల్ట్రీ మందులను పెద్ద ఎత్తున ఆక్వాకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల ఎకరాల్లో విస్తరించిన ఆక్వా సాగుకు పౌల్ట్రీ మందులు విచ్చలవిడిగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. తణుకు పట్టణంలోని వ్యాపారులు పెద్ద మొత్తంలో పౌల్ట్రీ మందులను ఆక్వాకు తరలిస్తూ ఏటా రూ.వందల కోట్లు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఒక సంస్థ ద్వారా లైసెన్సులు లేని వ్యాపారులకు మందులు సరఫరా చేస్తున్న వ్యవహారం వెలుగుచూడటం గమనార్హం.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

ఏలూరు (టూటౌన్): అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఆయా శాఖల ఉన్నతాధికారులు పనిచేయాలని బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.పుష్పలత కోరారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండీ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల్లో భాగంగా సంక్షేమ పథకాలకు సంబంధించి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ అవుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ పథకాల ప్రగతిని, ఈకేవైసీ స్టాటస్‌ను సమీక్షించారు. ఆయా మండల, మున్సిపల్ స్థాయిల్లో లబ్ధిదారులకు సంబంధించి ఈకేవైసీ చేయడంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సత్వరం పరిష్కరించే దిశగా వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ వి.జయప్రకాష్, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, జిల్లా బీసీ సంక్షేమాధికారి ఆర్‌వీ నాగరాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆర్.కుముదిని సింగ్, క్రిస్టియన్, మైనార్టీ సంక్షేమ శాఖ ఈడీ ఎస్.కృపావరం పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత

'వాహనమిత్ర'పై 22 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వైఎస్సార్ వాహన మిత్ర పథకంలో 2023–2024 ఆర్థిక సంవత్సరానికి గాను సంబంధించిన అభ్యంతరాలను ఈ నెల 22వ తేదీ వరకు స్వీకరిస్తామని ఏలూరు ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఆటో, టాక్సీ, మాక్సీ, క్యాబ్ ఉన్న డ్రైవర్లకు వారి వాహనాల బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, రిపేర్లు ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకంలో అందిన దరఖాస్తులను ఆరు విడతలుగా పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 31న అర్హుల బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేస్తారని ఆమె తెలిపారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు



బాలుడు పోకల వెంకట కల్యాణ్

పెంటపాడు: మీనవిల్లూరు గ్రామానికి చెందిన ఓ బాలుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పాండురంగారావు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో బుధవారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటున్న ఆరేళ్ల వయస్సున్న తన కుమారుడు పోకల వెంకట కల్యాణ్ తొమ్మిది గంటల తరువాత కనిపించ లేదని తల్లి శిరీష పోలీసులకు ఫిర్యాదు చేసింది. బుధవారం నుంచి బాలుడి కోసం గాలించినా ఆచూకీ తెలియలేదని, దీంతో గురువారం ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

గడపగడపకు సంక్షేమం



పోలవరం రూరల్ : వింజరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలకు బ్రోచర్ అందిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



పెదవేగి : రామశింగవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్యచౌదరి

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కోరుతూ ర్యాలీ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): దేశంలో దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు డిమాండ్ చేశారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఇన్ ఇండియా కాథలిక్ భారత పీఠాధిపతుల సమాఖ్య పిలుపు మేరకు ఏలూరు నగర ఐక్య క్రైస్తవుల, అభ్యుదయవాదుల కార్యాచరణ బృందం ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులకు, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం బిషప్ జయరావు నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించి, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులకు రిజర్వేషన్లు దక్కకుండా కేంద్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి తిరస్కరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాన్ని మతం నుంచి వేరు చేయాలని, మతం మారినా కుల వివక్ష కొనసాగుతోందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఐక్యరాజ్య సమితి సారథ్యంలో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్‌ల కల్పనపై రాజ్యాంగంలో సవరణలు చేయాలని కోరారు. తొలుత ఏలూరు బిషప్ హౌస్ నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు ర్యాలీలో పాల్గొన్నారు. ఐసీఎం అగ్రపీఠాధిపతి బిషప్ జాన్ ఎస్‌డీ రాజు మాట్లాడుతూ 73 ఏళ్ల మత ఆధార వివక్ష రద్దు చేసి దళిత క్రైస్తవులకు దళిత హోదా కల్పించాలని కోరారు. 1950వ సంవత్సరంలో భారత రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లోని పేరా 3 భారత రాజ్యాంగపు ఔన్నత్యానికి మాయని మచ్చ అని జస్టిస్ రంగనాథ్ మిశ్రా చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాదర్లు, మఠకన్యలు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.



ఏలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత క్రైస్తవులు

ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడి మృతి

ఉంగుటూరు: నాచుగుంట వద్ద హైవేపై ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని యర్రమళ్లకు చెందిన లెనిన్ చౌదరి (27) భీమడోలు మండలంలో ఉన్న ఓ కూల్‌డ్రింక్ కంపెనీలో పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి విధులు ముగిసిన అనంతరం బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. నాచుగుంట వద్దకు వచ్చేసరికి రోడ్డు పక్కనే ఆపి ఉన్న లారీని గమనించలేదు. దీంతో లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. చేబ్రోలు ఎస్సై స్వామి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యాక్సిడెంటు జరిగిన ప్రదేశంలో పడివున్న లెనిన్ చౌదరి మృతదేహం

కన్నీరుమున్నీరైన తల్లి

కుమారుడు లెనిన్ చౌదరి మృతితో తల్లి వరద కన్నీరుమున్నీరుగా విలపించడం గ్రామస్తులను కలచివేసింది. గతంలోనే పెద్ద కొడుకు, భర్తను కోల్పోగా ఇప్పుడు చిన్నకుమారుడు కూడా దూరం కావడంతో ఆమె హృదయవిదారకంగా రోదించింది.

నాగార్జున యాదవ్ నియామకంపై హర్షం



ఏలూరులో హర్షం వ్యక్తం చేస్తున్న యాదవ సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ అన్నారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర చైర్మన్‌గా యనమల నాగార్జున యాదవ్‌ను ప్రభుత్వం నియమించడంపై ఏలూరు జిల్లా యాదవ సంఘం, ఏలూరు నగర యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఏటిగట్టు ప్రాంతంలోని యాదవ సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధిగా, వైఎస్సార్ విద్యావిభాగంలో అందించిన సేవలకు గుర్తింపుగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన నాగార్జున యాదవ్‌ను ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి యాదవ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర క్యాబినెట్‌లో కారుమూరి వెంకట నాగేశ్వరరావుకి మంత్రి పదవి ఇవ్వడంతో పాటు పలు పదవుల్లో అగ్రతాంబూలం ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి కారుమూరి, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు ధన్యవాదాలు తెలిపారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు చిదరబోయిన శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కిలారపు బుజ్జి, కోశాధికారి గొర్ల రామారావు, నగర అధ్యక్షులు బొట్టా అజయ్, జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఉపాధ్యక్షులు దాసరి గోవిందు, నాయకులు మల్లిపూడి రాజు, బోయిన నాగభూషణం, నాగనబోయిన ఉయ్యూరు, ఆకుల గంగాధర్, బోయిన కేదారి, వీర్ల రాంబాబు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: ఒక వ్యక్తి అదృశ్యంపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. పంగిడిగూడెంకు చెందిన కొనాల యేసురత్నం ఈ ఏడాది మే 27న తన భార్య స్వాతికి ఫోన్ చేసి, తనకు కమతం పని కుదిరిందని, నెలరోజుల వరకు ఇంటికి రానని, కంగారు పడొద్దని చెప్పాడు. అయితే ఆ తరువాత నుంచి యేసురత్నం ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోంది. దీంతో స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

కోకో తోట దగ్ధం

దెందులూరు: గోపన్నపాలెంలో ఓ రైతుకు చెందిన తోటలో గురువారం జరిగిన ప్రమాదంలో కోకో మొక్కలు దగ్ధమయ్యాయి. చలసాని శ్రీధర్ అనే రైతుకు చెందిన తోటలో 11కేవీ విద్యుత్ వైర్లు తెగిపడటంతో మంటలు చెలరేగాయి. సమీపంలోని రైతులు గమనించి సమాచారం అందించడంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు.

చోరీ కేసుల దర్యాప్తును వేగిరపర్చండి

ఆకివీడు: చోరీ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ యూ.రవిప్రకాష్ ఆదేశించారు. స్థానిక వెలంపేటలో ఇటీవల చోరీ జరిగిన ఇంటిని ఎస్పీ గురువారం పరిశీలించారు. గత నెల 28న ఇంటి యజమాని జమ్మిశెట్టి దుర్గ దేవాలయాన్ని సందర్శించేందుకు వెళ్లారు. ఆగస్టు1న ఆమె ఇంటి తలుపులు తీసి ఉండటాన్ని తెలుసుకుని ఆమె వచ్చి ఇంట్లో నగదు, బంగారం పోయిన విషయంపై ఫిర్యాదు చేశారు. కేసును త్వరితగతిని పరిష్కరించాలని ఎస్ఐ సత్యసాయిని ఎస్పీ ఆదేశించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ మీ అబ్బాయి /అమ్మాయి 5వ తరగతి చదువుతున్నారా నవోదయ ఎంట్రన్స్‌కై ఆన్ - లైన్ లో దరఖాస్తు చేయుటకు చివరి తేది.17-08-2023 నాగార్జున అకాడమి, ఏలూరు సెల్: 92466 62706 [P-1167754]

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940 [B-319]

Wanted

■ ఫిమేల్ హాస్టల్ ఇంఛార్జీలు కావలెను. జీతము 10,000/- వరకు ఇవ్వబడును. భోజనం మరియు వసతి ఇవ్వబడును. మాస్టర్‌మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. Ph: 9100024059 [G-4546]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221507]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000–35000/ ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995374999 [HA-486]

■ MS కంపెనీ నందు ఇంటి నుంచి పార్ట్‌టైమ్ /ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ఫిమేల్, Qly:10th, జీతం: 16,000 –18,000 Ph: 9989923178/ 7075227337 [HA-498]

■ కావలెను. Vicks & Tide Company నందు పని చేయుటకు గుడివాడ, జంగారెడ్డిగూడెంలో బ్రాంచ్ ఇన్‌చార్జ్ కావలెను. ఏలూరు, జంగారెడ్డిగూడెంలో టీమ్ లీడర్స్ కావలెను. ఏలూరు, తణుకు, జంగారెడ్డిగూడెం, గుడివాడలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 82973 12348, 88865 12342 [B-664]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6061]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781998]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థ లలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ ✆ 99481 66555 [B-1193214]

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము

ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా, Ph : 93975 87894
e-mail: eo_dwarakatirumala@yahoo.co.in Website: www.dwarakatirumala.org

D/678/2022 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

క్ర. సం.	ఇ-ప్రొక్యూర్‌మెంట్ వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావతు
1.	[illegible]	01-09-2023 నుండి 31-08-2025 (24 నెలలకు)	రూ.6,00,000/-

1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు పాల్గొను వారు ది.10-08-2023 నుండి 23-08-2023 సా॥ 05.00 ల వరకు www.apeprocurement.gov.in లాగ్ ఇన్ అవ్వవలెను.

ఫోన్ నెం. : 62814 07989, 88856 52777, 91103 61689.

D.N.R.COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

(Approved by AICTE, New Delhi & Permanently Afiliate to JNTUK, Kakinada)
(Accredited with A++ Grade by NAAC)
Bhimavaram - 534202, W.G.Dt., A.P.,
Ph:89751 71238, website: www.dnrcet.org

WANTED FACULTY

A reputed institution Accredited with highest Grade A++ by NAAC is inviting Applications for the Posts of

Professors, Associate Professors, Assistant Professors for the Departments of CSE, CSE(AI-ML), CSE(AI-DS), ECE, Placement Officer, CRT Trainers for Coding & Soft skills

Qualification & Experience as per AICTE norms. Candidates with Ph.D. are preferred. Interested Candidates may send their resumes to hrdnrcet@gmail.com on or before 17-08-2023

counselling code : DNRE

Secretary & Correspondent